క్లుప్తంగా

నీటి పథకం పనులు పరిశీలన


వాటర్ ట్యాంక్‌ను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ ఎస్కే అబ్దుల్ గఫార్

కనిగిరి రూరల్: పట్టణంలోని ప్రతి ఇంటికీ ఉచిత సాగర్ నీటి కుళాయి ఇవ్వడమే లక్ష్యమని మున్సిపల్ చైర్మన్‌ఎస్కేఅబ్దుల్ గఫార్ అన్నారు. పట్టణంలోని కాశిరెడ్డి కాలనీలో ఏఐఐబీ స్కీం కింద జరుగుతున్న ట్యాంక్ నిర్మాణ పనులను శుక్రవారం మున్సిపల్ చైర్మన్ ఎస్కే అబ్దుల్ గఫార్ పరిశీలించారు. కనిగిరి పట్టణంలో నీటి సమస్య శాశ్వత పరిష్కారం కోసం ఎమ్మెల్యే, టీటీడీ పాలకమండలి సభ్యుడు బుర్రా మధుసూదన్ యాదవ్ సమస్యను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో చర్చించారన్నారు. అనంతరం రూ. 103.97 కోట్లతో కనిగిరి రక్షిత మంచినీటి పథకాన్ని మంజూరు చేయించారని చెప్పారు. వైస్ చైర్మన్ మాణిక్యరావు, కౌన్సిలర్ శ్రీ రామ సతీష్, ఎస్‌ఈ భరత్ కుమార్, ఏఈ వేణు గోపాల్, వంశీ, తదితరులు పాల్గొన్నారు.

మరమ్మతుల పనులు పరిశీలన

మర్రిపూడి: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మరమ్మతు పనులను పంచాయతీ రాజ్ ఏఈ జాలయ్య శుక్రవారం పరిశీలించారు. మండల పరిషత్ నిధులతో సమావేశ మందిరం విస్తరణ, ప్రహరీ నిర్మాణ పనులు చురుగ్గా సాగుతున్నాయి. ఈ సందర్భంగా ఏఈ మాట్లాడుతూ.. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించడంతోపాటు వేగంగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. ఆయన వెంట ఏఓ ఎస్కే ఖాశీపీరా, ఈఓఆర్డీ నాగూర్‌వలి, సచివాలయం సిబ్బంది ఉన్నారు.

నిర్ణీత ధరలకే విక్రయించాలి

కందుకూరు అర్బన్: ఆర్టీసీ డిపోలో షాపుల యజమానులు నిర్ణీత ధరలకే సామగ్రి విక్రయించాలని డిపో పెద్దన్నశెట్టి ఆదేశించారు. శుక్రవారం దుకాణాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రతి షాపు దగ్గర ఎమ్మార్పీ ధరల బోర్డులు పెట్టాలని తెలిపారు. అనంతరం డిపో ఆవరణలో గల మూల మూత్ర విసర్జనశాలలను పరిశీలించి పరిశుభ్రంగా ఉంచాలని నిర్వాహకులను ఆదేశించారు. ఉచిత మంచినీటిని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నిరుద్యోగ యువతకు శిక్షణ

కందుకూరు రూరల్: రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ప్రభుత్వ ఐటీఐ సంయుక్త ఆధ్వర్యంలో పీఎంకేఈవై 4.0 పథకం ద్వారా కందుకూరు డివిజన్ పరిధిలో ఉన్న నిరుద్యోగ యువతకు వివిధ కోర్సుల్లో మూడు నెలలు పాటు ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ హర్షవర్ధన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. డొమెస్టిక్ డేటా ఎంట్రీ ఆపరేటర్, ఎలక్ట్రీషియన్ డొమెస్టిక్ సొల్యూషన్స్, అసిస్టెంట్ సర్వేయర్, అసిస్టెంట్ ప్లంబర్ జనరల్, టూ వీలర్ సర్వీస్ అసిస్టెంట్ కోర్సుల్లో శిక్షణ ఇస్తామన్నారు. 14 లోగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. వివరాలకు 8185955585 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

వేలంపాట వాయిదా

వలేటివారిపాలెం: మండలంలోని మాలకొండలో వెలసి ఉన్న శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం సంబంధించిన తలనీలాల బహిరంగ వేలంపాట శుక్రవారం కల్యాణ మండపంలో నిర్వహించగా వాయిదా పడినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి కె.బి శ్రీనివాసరావు తెలిపారు. ప్రత్యేక కార్యనిర్వాహణాధికారి బైరాగి, ఆలయ సిబ్బంది వెంకటేశ్వరావు, సూర్యనారయణ తదితరులు పాల్గొన్నారు.

సమన్వయంతో పని చేయాలి


సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ రమేష్

గుడ్లూరు: మండలంలోని అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో కలిసి మెలిసి పని చేస్తూ మండల అభివృద్ధికి కృషి చేయాలని ఎంపీపీ పులి రమేష్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ అధ్యక్షతన శుక్రవారం జరిగింది. వ్యవసాయ శాఖ ఏఓ రవికుమార్, ఉద్యానవన శాఖ వీహెచ్ఏ వెంకట్రావు, వైద్యాధికారి మారుతీరావు మాట్లాడారు. ఎంపీపీ మాట్లాడుతూ మంచినీటి ఎద్దడి లేకుండా ప్రణాళికలు తయారు చేసుకోవాలన్నారు. బసిరెడ్డిపాలెం ఎంపీటీసీ బి.ప్రభాకర్ పలు సమస్యలపై అధికారులకు అర్జీ ఇచ్చారు. జెడ్పీటీసీ కోర్సిపాటి బాపిరెడ్డి, తహసీల్దార్ సూర్యనారాయణ సింగ్, ఎంపీడీఓ శ్రీనివాసరెడ్డి, మండల కోఆప్షన్ సభ్యులు రషీద్, ఏఈలు ఇమ్మానీయేలు, శ్రీనివాసులు, రాజశేఖర్, పశువైద్యాధికారి మణిరూప్, ఏఓ వెంకటేశ్వర్లు, ఏపీఓ, వినయ్, ఏపీఎం అశోక్ పాల్గొన్నారు.

విద్యుత్ అధికారుల దాడులు

కనిగిరి రూరల్: మండలంలోని బల్లిపల్లి విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో శుక్రవారం విద్యుత్ అధికారులు దాడులు నిర్వహించారు. అక్రమంగా విద్యుత్‌ను వినియోగిస్తున్న వారిపై 45 కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఈఈ నాగేశ్వరావు, డీపీఈ తోటా శ్రీనివాసరావు, డిప్యూటీ డీపీఈ, కనిగిరి, పామూరు, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు ఆర్. ఉమాకాంత్, టి. శ్రీకాంత్, ఏఈలు ఎస్కే రసూల్ పాల్గొన్నారు.


నూతనంగా వేసిన బీసీ హాస్టల్ సీసీ రోడ్డు


కొత్తగా వేసిన ఎర్రచేలు సీసీ రోడ్డు

కష్టాలు తీరిన వేళ!

- గడప గడపకు మన ప్రభుత్వం హామీలు అమలు
- 7 సచివాలయాల పరిధిలో రూ. 1.40 కోట్లతో 27 రోడ్ల నిర్మాణం

పామూరు: ప్రజా సమస్యలను తెలుసుకుని ఆ సమస్యలను పరిష్కరించేందుకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి అంతా అభినందనలు తెలుపుతున్నారు. దశాబ్దాల కాలంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తుండటం విశేషం. మండలంలో 9 సచివాలయాల పరిధిలో 25 గ్రామ పంచాయతీలున్నాయి. ఒక్కో సచివాలయానికి రూ .20 లక్షల నిధులను ప్రభుత్వం మంజూరు చేసింది. ఈసందర్భంగా గడప గడపకూ మన ప్రభుత్వ కార్యక్రమం మొదటగా మండల కేంద్రమైన పామూరులోని 4 సచివాలయాల పరిధిలో నిర్వహించగా రూ.80 లక్షలు మంజూరయ్యాయి. దీంతో సుమారు 40 సంవత్సరాలుగా రోడ్లులేని పామూరు ఎస్టీ కాలనీ, ఎర్రచేలు, డి.వి.పాలెం, బీసీ, ఎస్సీ బాలుల వసతి గృహం రోడ్డుతో పాటు మొత్తం 15 సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టి దాదాపు పూర్తి చేశారు. లక్ష్మీనరసాపురం సచివాలయ పరిధిలో 4 సీసీరోడ్లు, దూబగుంట్ల సచివాలయ పరిధిలో 4 సీసీరోడ్లు, తూర్పుకట్టకిందపల్లె సచివాలయ పరిధిలో రూ. 20 లక్షలతో 4 సీసీరోడ్ల నిర్మాణాలు దాదాపు పూర్తి కావచ్చాయి. బురదరోడ్లు, గతుకులరోడ్ల ప్రయాణం నుంచి విముక్తి కలిగడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.


ఎస్టీ కాలనీ సీసీ రోడ్డు

దుర్గంధం బాధ తప్పింది:



బీసీ, ఎస్సీ హాస్టల్స్‌కు వెళ్లే మారోడ్డు ఎప్పుడూ గుంతలమయంగా ఉండటంతోపాటు వర్షాకాలంలో బురదతో దుర్గంధం వెదజల్లుతుండేది. హాస్టల్‌వద్ద నూతనంగా సీసీరోడ్డు వేయడంతో రెండు హాస్టల్స్‌లోని సుమారు 112 మంది విద్యార్థులు సంతోషంగా వెళ్తున్నాం.

దినేష్, 9వ తరగతి, బీసీహాస్టల్

40 సంవత్సరాల సమస్య పరిష్కారమైంది:



ఎర్రచేలు ప్రాంతంలో సుమారు 40 సంవత్సరాలుగా రోడ్లులేక ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్, ఎంపీపీ గంగసాని లక్ష్మిని సీసీరోడ్డు వేసి ఇక్కట్లు తొలగించాలని కోరగా హామీ ఇచ్చారు. నేడు సీసీరోడ్డు వేసి మా కష్టాలు తీర్చారు.

నీలకంఠం, ఎర్రచేలు, పామూరు

వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించాలి


కనిగిరి: ప్రచారంలో మున్సిపల్ చైర్మన్ ఎస్కే అబ్దుల్ గఫార్, వైస్ చైర్మన్ మాణిక్యరావు, కౌన్సిలర్ శ్రీరాం సతీష్


సింగరాయకొండలో ఓట్లు అభ్యర్థిస్తున్న వరికూటి అశోక్‌బాబు

పొన్నలూరు: ఈ నెల 13న నిర్వహించనున్న తూర్పు రాయలసీమ పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ బలపరిచిన పేర్నాటి శ్యాంప్రసాద్‌రెడ్డి, పర్వతరెడ్డి చంద్రశేఖరరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఆ పార్టీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పొన్నలూరులో శుక్రవారం అన్ని గ్రామాల వైఎస్సార్ సీపీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అశోక్‌బాబు మాట్లాడుతూ.. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఏర్పడిన తరువాత రాష్ట్రంలో 6.2 లక్షల ఉద్యోగాలు కల్పించి, అందులో 2.07 ఉద్యోగాలను క్రమబద్ధీకరించిన విషయాన్ని గుర్తు చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికలు ముగిసే వరకు వైఎస్సార్‌సీపీ నాయకులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఓటింగ్ విధానంపై ఓటర్లకు అవగాహన కల్పించి వైఎస్సార్ సీపీ అభ్యర్థులకు అత్యధిక మెజార్టీ వచ్చే విధంగా పనిచేయాలన్నారు. సమావేశంలో జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు, మండల కన్వీనర్ పల్నాటి వెంకటేశ్వరరెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ పిల్లి తిరుపతిరెడ్డి, సిరిగిరి గోపాల్‌రెడ్డి, దాసరి రవి, ముప్పా కోటేశ్వరరావు, నవులూరి మధు, అనుమోలు ప్రసాద్, ఎస్కే చినమస్తాన్, వంగపాటి రామకృష్ణ, చిర్రా ఆదిరెడ్డి, మన్నెం రవణయ్య, అనుమోలు శివయ్య, వెన్నపూస శ్రీనివాసులురెడ్డి, గుత్తి భాస్కర్, పలు గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

సింగరాయకొండలో..

సింగరాయకొండ: వైఎస్సార్ సీపీ ఎమ్మెల్సీ అభ్యర్థులు పేర్నాటి శ్యాంప్రసాద్‌రెడ్డి, పర్వతరెడ్డి చంద్రశేఖరరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఉపాధ్యాయులు, పట్టభద్రులను ఆ పార్టీ కొండపి ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు కోరారు. సింగరాయకొండలోని బాలయోగినగర్‌లో వేకువ జామున 5 గంటల నుంచి ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. గతంలో పీడీఎఫ్ అభ్యర్థులు వైఎస్సార్ సీపీ మద్దతుతో గెలుపొందారని, కానీ వారే.. విద్యా రంగలో సీఎం వైఎస్ జగన్ తీసుకొస్తున్న విప్లవాత్మక మార్పులకు మోకాలడ్డారని గుర్తుచేశారు. వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించడం ద్వారా విద్యాభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. వడ్డేల కార్పొరేషన్ డైరెక్టర్ యనమల మాధవి, పార్టీ మండల జేసీఎస్ అధ్యక్షుడు తన్నీరు సుబ్బారావు, ఎన్ఎల్ కుమార్, షేక్ సలీంబాషా, షేక్ సలీం, శ్రీహరి రెడ్డి పాల్గొన్నారు. బింగినపల్లి గ్రామంలో వైస్ ఎంపీపీ సామంతుల రవికుమార్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

నేడు సింగరాయకొండలో..

మండల కేంద్రంలో శనివారం ఉదయం 6 గంటల నుంచి వరికూటి అశోక్‌బాబు, పార్టీ వైద్య విభాగం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బత్తుల అశోక్‌కుమార్‌రెడ్డి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని మండల పార్టీ నేతలు తెలిపారు. పార్టీ శ్రేణులు హాజరుకావాలని సూచించారు.

కనిగిరి రూరల్: ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేర్నాటి శ్యాం ప్రసాద్ రెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పర్వత రెడ్డి చంద్ర శేఖరరెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ వైఎస్సార్ సీపీ శ్రేణులు శుక్రవారం కనిగిరి, కందుకూరు నియోజకవర్గాల్లో విస్తృత ప్రచారం చేపట్టాయి. కనిగిరి 11వ వార్డులో మున్సిపల్ చైర్మన్ ఎస్కే అబ్దుల్ గఫార్, వైస్ చైర్మన్ మాణిక్యరావు, కౌన్సిలర్ శ్రీరాం సతీష్‌లు ప్రచారం చేశారు. వివిధ వార్డుల్లో పార్టీ రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి సీహెచ్ సాల్మన్ రాజు, పార్టీ ఎస్సీసెల్ పట్టణ అధ్యక్షుడు చింతం గుంట్ల కిషోర్, టి. సుజాత, శ్రీహరిరెడ్డి, అచ్చాల శ్రీను, చంటి, కృష్ణారెడ్డి, దేవకి వెంకటేశ్వర్లు, దేవకి సత్యవతి, బాదం సత్యన్నారయణ, దరిశి సుబ్రహ్మణ్యం ప్రచారం చేశారు.

రూరల్ గ్రామాల్లో..

బొమ్మిరెడ్డిపల్లి, గుడిపాడు, తాళ్లూరు, పునుగోడు పంచాయతీల్లో జెడ్పీటీసీ కస్తూరిరెడ్డి, ఎంపీపీ ప్రకాశం, అట్లా రామచంద్రారెడ్డి, సంగు సుబ్బారెడ్డి, నాగేంద్రారెడ్డి పాల్గొన్నారు.

కందుకూరు అర్బన్: మున్సిపాలిటీలోని 6వ వార్డులో పట్టణ అధ్యక్షుడు ఎస్.కె. రఫీ, నెల్లూరు జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు జాజుల కోటేశ్వరరావు, మాజీ కౌన్సిలర్ అయ్యన్న, మార్కెట్ యార్డు డైరెక్టర్ గేరా మనోహర్, వార్డు కన్వీనర్ షాహుల్, మైనార్టీ నాయకులు సయ్యద్ మూసామియ, గృహ సారథులు అన్వర్, నయీమ్ సుల్తాన్, లాల్, రహీం, బ్రహ్మయ్య, పిడికిటి శంకర్, గళ్ల వెంకటేశ్వర్లు, అల్లాభక్షు, పవన్, దండే రమేష్, తానికొండ శ్రీను, లక్ష్మీ, ముజీబ్, అమీర్ పర్యటించారు. అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

గుడ్లూరు: మండల కన్వీనర్ కాపులూరి క్రిష్ణ యాదవ్, చిట్టేల సురేష్, చిట్టేల సుధాకర్, ఈర్ల వెంకటేశ్వర్లు, చిట్టేల రవీంద్ర, రమేష్ నమూనా బ్యాలెట్ పత్రాలు అందించారు. అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

లింగసముద్రం: వాకమళ్ళవారిపాలెం, లింగసముద్రంలో పిచ్చపాటి తిరుపతిరెడ్డి, వరికూటి క్రిష్టారెడ్డి, పులి రాఘవులు, ఉప్పతి బాబు, బత్తిన మధు, పంగా ఆదినారాయణ, సూరం కొండారెడ్డి తదితరులు పర్యటించారు. ఎమ్మెల్సీ అభ్యర్థులకు మద్దతుగా నిలవాలని కోరారు.

ఉలవపాడు: ఆత్మకూరు, భీమవరంలో ధనకోటి, దాసరి రమణయ్య, కృష్ణారెడ్డి, వెంకటరామిరెడ్డి, కోటేశ్వరరావు పోతురాజు పర్యటించారు. వైఎస్సార్ సీపీ బలపరచిన అభ్యర్థులకు ఓట్లు వేయాలని కోరారు.

హనుమంతునిపాడు: మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, యక్కంటి శ్రీనివాలసురెడ్డి.. వేములపాడు, మహమ్మదాపురం, గాయం వారిపల్లి, తాటిచెట్లపల్లి, రాజుగారిపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.భవన క్రిష్టారెడ్డి, జి. ఆదినారాయణరెడ్డి, ఎం. తిరుపతయ్య, చెక్కా రాము, రమణారెడ్డి, పి. శ్రీనివాసరెడ్డి, కస్తాల బాలాజీ, వీరనారాయణ తదితరులున్నారు.


వెలిగండ్ల: జెడ్పీటీసీ సభ్యులు గుంటక తిరుపతిరెడ్డి, రామన తిరుపతిరెడ్డి.. మొగళ్లూరు, హుస్సేన్‌పురం, మరపగుంట్ల, నాగిరెడ్డిపల్లి, రామగోపాలపురంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గజ్జల వెంకటరెడ్డి, పొల్లా సుబ్రమణ్యం, టి. సురేష్ బాబు, నరేంద్ర, టి. నాని, శివరామిరెడ్డి, యెలికె నారాయణ, ఆవుల తిరుపతిరెడ్డి, సుధీర్, కె. వెంకట్రామయ్య, బొబ్బా వెంకటరెడ్డి పాల్గొన్నారు.

సీఎస్‌పురం: జెడ్పీటీసీ మేకల శ్రీనివాసులు, భువనగిరి వెంకటయ్య, పాలకొల్లు వెంకటేశ్వరరెడ్డి.. మండలంలో ప్రచారం నిర్వహించారు. దుగ్గిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, భూమిరెడ్డి ప్రభంజన వెంకటరెడ్డి, నారాయణ స్వామి, దుగ్గిరెడ్డి జయరెడ్డి, పాలకొల్లు వెంకటేశ్వరరెడ్డి, షేక్ బుజ్జి, మేకల బాలు, పాలుగుళ్ల మల్లికార్జున రెడ్డి, ఇండ్ల బాలయ్య, వాడా లక్ష్మీరెడ్డి, ఎం. ఆటేలయ్య, బైరెడ్డి తిరుపతిరెడ్డి, సీహెచ్ రాధాకృష్ణారెడ్డి, మిరియం వెంకటేశ్వర్లు, మితికేల గురవయ్య, యంబడి ప్రవీణ్‌కుమార్, సూరిపోగు అంతోని, చోడా సుధాకర్‌రెడ్డి, ఎన్. గుంటెయ్య పాల్గొన్నారు.

పామూరు: జెడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య, గంగసాని హుసేన్‌రెడ్డి ప్రచారం నిర్వహించారు. కల్లూరి రామిరెడ్డి, పోలినేని శ్రీను, జొన్నలగడ్డ గోవిందయ్య, నాయబ్ రసూల్, ఖాదర్ బాషా, గట్లా విజయబాస్కర్ రెడ్డి, కె.రవికిరణ్‌శర్మ, గాజులపల్లి వెంకటేశ్వరరెడ్డి, నీలం వెంకటేశ్వర్లు, నీలం రమణమ్మ, వెంకట రమణమ్మ పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికలకు పటిష్ట భద్రత

- ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకునే వాతావరణం
- సబ్‌కలెక్టర్ శోభిక


మాట్లాడుతున్న సబ్‌కలెక్టర్ శోభిక, డీఎస్పీ కండే శ్రీనివాసులు

కందుకూరు: ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి పోలింగ్ కేంద్రాల వద్ద అన్నీ సౌకర్యాలు ఏర్పాటు చేయడంతో పాటు, ఓటర్లు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకునే వాతావరణం కల్పిస్తున్నట్లు సబ్‌కలెక్టర్ శోభిక తెలిపారు. శుక్రవారం స్థానిక కార్యాలయంలో డీఎస్పీ కండే శ్రీనివాసులతో కలిసి ఆమె విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ కందుకూరు డివిజన్‌లో పట్టభద్రులకు సంబంధించి 14,505 ఓట్లు ఉన్నాయని తెలిపారు. డీఎస్పీ కండే శ్రీనివాసులు మాట్లాడుతూ కందుకూరు డివిజన్‌లో ఇద్దరు డీఎస్పీల పర్యవేక్షణలో ఎన్నికల భద్రతను పర్యవేక్షించడం జరుగుతుందని చెప్పారు.

631 పొగాకు బేళ్లు కొనుగోలు

టంగుటూరు: స్థానిక వేలం కేంద్రంలో శుక్రవారం 631 పొగాకు బేళ్లు కొనుగోలయ్యాయి. జమ్ములపాలెం, తుమాడు గ్రామాల రైతులు 699 బేళ్లను వేలానికి ఉంచగా వ్యాపారులు 631 కొనుగోలు చేశారు. వివిధ కారణాలతో 56 బేళ్లు తిరస్కరణకు గురయ్యాయి. గరిష్ట ధర కేజీ రూ.200, కనిష్ట ధర రూ.195, సరాసరి ధర రూ.198.68 పలికింది.

రెండో రోజు సాగిన పొగాకు వేలం

కనిగిరి రూరల్: కనిగిరి టుబాకో వేలం కేంద్రంలో రెండు రోజు శుక్రవారం మొత్తం 307 పొగాకు బేళ్లు వేలానికి రాగా 230 బేళ్లను తీసుకున్నారు. 77 బేళ్లను తిరస్కరించినట్లు అధికారులు తెలిపారు. గరిష్ట ధర రూ. 200 ధర రూ. 195 పలికినట్లు వేలం నిర్వాహణ అధికారి పీకే వీరభద్ర తెలిపారు. శనివారం దాసళ్లపల్లి, ముప్పళ్లపాడు, సీతారాంపురం, మాసాయిపేట, కిష్టంపల్లి గ్రామాలకు చెందిన రైతుల బేళ్లకు వేలం జరుగుతుందన్నారు.

ఘనంగా యర్రం చినపోలిరెడ్డి వర్ధంతి


చినపోలిరెడ్డి, ఇమాంహుస్సేన్ విగ్రహాలకు నివాళులర్పిస్తున్న నాయకులు


స్విమ్స్ వైద్య సిబ్బందితో మాట్లాడుతున్న వైవీ హనుమారెడ్డి

సీఎస్‌పురం: టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి తండ్రి యర్రం చినపోలిరెడ్డి వర్ధతి మండలంలోని కోవిలంపాడులో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ సీపీ మైనారిటీసెల్ రాష్ట్ర కార్యదర్శి షేక్ బుజ్జి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో భాగంగా క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్, రక్తదాన శిబిరం, దంత వైద్య శిబిరం, జనరల్ వైద్యశిబిరాలు ఏర్పాటు చేశారు. వైవీ సుబ్బారెడ్డి సోదరుడు వైవీ హనుమారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా యర్రం చినపోలిరెడ్డి, మాజీ మండల కో ఆప్షన్ షేక్ ఇమాం హుస్సేన్ విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. వైవీ హనుమారెడ్డి మాట్లాడుతూ మారుమూల గ్రామమైన కోవిలంపాడులో తమ తండ్రి చినపోలిరెడ్డి విగ్రహాన్ని ఏర్పాటు చేసి, వర్ధంతి సభను నిర్వహిస్తున్న బుజ్జి బ్రదర్స్‌కు ఎల్లప్పుడు అండగా ఉంటామన్నారు. శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) వైద్యులు సహిత, బృంద, దీపిక, కుసుమ, విద్యా సంహిత, కె. అమరేంద్రరావు, శ్రీధర్ నాయుడు, నర్సరాజు తదితర 26 మంది వైద్య సిబ్బంది 100 మందికి క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించారు. కోవిలంపాడు సర్పంచ్ షేక్ ఖాదర్‌బీ బుజ్జి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు భువనగిరి వెంకటయ్య, జిల్లా సంయుక్త కార్యదర్శి పాలకొల్లు వెంకటేశ్వరరెడ్డి, వైస్ ఎంపీపీ భూమిరెడ్డి ప్రభంజన వెంకటరెడ్డి, సర్పంచ్‌ల సంఘం జిల్లా కార్యదర్శి బొట్ల చిరంజీవి, ఉప సర్పంచ్ తీకెనం బాబూరావు, గోను చంద్రశేఖర్ రెడ్డి, బలభద్ర జాన్‌బాబు, దనెంకుల నాగేంద్ర, పాల్గొన్నారు.

మహనీయురాలు సావిత్రిబాయ్ పూలే


కందుకూరు: సాయిత్రి బాయ్ పూలేకి నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు


పామూరు: నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

కందుకూరు అర్బన్: దేశంలో మహిళలు, అణగారిన వర్గాల ప్రజల కోసం సాయిత్రిబాయ్ పూలే తన జీవితాన్ని త్యాగం చేసి స్ఫూర్తిగా నిలిచారని పలువురు వైస్సార్‌సీపీ నాయకులు కొని యాడారు. స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో భారత దేశం మొట్టమొదటి ఉపాధ్యాయిని సావిత్రిబాయ్ పూలే వర్ధంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పాశం కుమారి, నజాజుల కోటేశ్వర రావు, ముప్పవరపు కిషోర్, ఎస్. కె.రఫీ, రావులకొల్లు బ్రహ్మానందం, వల్లూరి కోటేశ్వరరావు, దాసరి మాల్యాద్రి, తోకల కొండయ్య తదితరులు ఆమె చిత్ర పటానికి నివాళలర్పించారు. గణేషం గంగిరెడ్డి, నగ్గళ్ల నారయ్య, బల్లిపల్లి మాల్యాద్రి, రహీం, పాశం కొండయ్య, మేడా మల్లికార్జున, గాంధ్ల హరిప్రసాదు, అల్లాబక్షు తదితరులు పాల్గొన్నారు.

పామూరు: మహిళలను విద్యావంతులుగా తీర్చిదిద్దేందుకు నడుం బిగించిన మహోన్నత మూర్తిని సావిత్రిబా పూలే అని వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగసాని హుసేన్‌రెడ్డి, ప్రజాసంఘాల నాయకులు జొన్నలగడ్డ గోవిందయ్య అన్నారు. శుక్రవారం స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో హుసేన్‌రెడ్డి అధ్యక్షతన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, గట్లా విజయబాస్కర్‌రెడ్డి, ఖాదర్‌బాషా, గాజులపల్లి వెంకటేశ్వరరెడ్డి, గట్లా విజయబాస్కర్‌రెడ్డి, శ్రీరాం శ్రీను, ఎంపీటీ నాయబ్‌రసూల్, పాలేటి ప్రేమ్, కుందురు మాల్యాద్రిరెడ్డి, నాయబ్‌రసూల్, దగ్గుల వెంకటేశ్వరరెడ్డి, యం. ఏసుదాసు పాల్గొన్నారు.